PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 342 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 06 డిసెంబర్ 2024

## నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా




## వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు ఉత్తదేనా..?






- అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్దిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం

# ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

**హైదరాబాద్,5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా

వివరాలు 2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం




## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- విచారణకు వాయిదా




## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన







## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



## ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.




## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

## తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం



## 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ !



**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 9 వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రధాన ముఖద్వారం ముందు భాగంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు తో పాటు కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డిని, బండి సంజయ్ ని ఆహ్వానం అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 7, 8, 9 తేదీలు మూడు రోజుల పాటు సచివాలయ ప్రాంగణం, నెక్లెస్ రోడ్డు మార్గం, బుద్ధపూర్ణిమ ప్రాంతమంతా తెలంగాణ సంబురాలు జరుగుతాయని వివరించారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పండుగ తెలంగాణ ప్రజలది అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కేసీఆర్ ని, కిషన్ రెడ్డి ని, సంజయ్ ని కలిసి ప్రత్యేక ఆహ్వాన లేఖలను అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రొటోకాల్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత



**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.

## తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం



**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

**ముంబై,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎయిజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.ా ఒండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు



బీజేపీ-శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్దతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- విచారణకు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా



ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూలై 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహా బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టేసి మాట తప్పారని హరీశ్‌రావు ఆగస్టు 22న యాదగిరిగుట్ట ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రెం డో కేసు ఈ ఏడాది అక్టోబర్ 4న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మంత్రి కొండా సురేఖకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు నూ లుపోగు దండ వేయడంపై ఓ వ్యక్తి సోషల్ మీ డియాలో పోస్ట్ పెట్టాడు. నిందితుడి సోషల్ మీ డియాలో హరీశ్ ఫొటో కనిపించిందనే సాకుతో కేసు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. మూడో కేసు ఈ ఏడాది అక్టోబర్ 25న బేగంబజార్‌లో నమోదైంది. హామీలను ఎగవేస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డిని 'ఎగవేతల రేవంత్‌రెడ్డి' అని సంభోదించినందుకు హరీశ్‌పై కేసు నమోదు చేశారు. నాలుగో కేసు కరీంనగర్‌లో నవంబర్ 25న నమోదైంది. ఓ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డిని విమర్శించారన్న కారణంతో కేసు నమోదు చేశారు.

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన



**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమా దాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్,డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపిం చారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగు తున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.



# నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**● సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలను అన్ని విధాలుగా అండగా ఉండి, అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం హానుమకొండ, కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు మండలాలు మరియు రాంపూర్, ఉనికిచర్ల గ్రామాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 17 లక్షల 65వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆపత్కాలంలో పేదలకు అండగా నిలబడి వారికి వైద్య చికిత్సలకు ఆర్థికసాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటు పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేదలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్10న ఛలో హైదరాబాద్ వికలాంగుల మహాధర్నా

**● గోడ పోస్టర్ ఆవిష్కరణ: ఎన్‌పిఆర్‌డి అధ్యక్షుడు వెంకట్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిసెంబర్ 10 న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా పాయింట్ వద్ద వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ తెలిపారు.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్, కమలానగర్ లోని భాస్కర్ రావు భవన్ లో ఛలో హైదరాబాద్ పోస్టర్ ను జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్ ఉపాధ్యక్షులు గుడ్డి బాలయ్య లతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.సకలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు నిర్ణయం కోసం 44.44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నరు కానీ ప్రభుత్వానికి కన్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్య%శీ%, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, వికలాంగుల చట్టాల అమలు వంటి వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అన్ని రంగాల్లో అన్యాయం చేసిందని అన్నారు.విద్యా, ఉద్యోగాల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హేచ్చరించారు. పెన్షన్ పెంపు కోసం డిసెంబర్ 10 న జరిగే ఛలో మహా ధర్నాకు మేడ్చల్ జిల్లా నుండి వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ కోరారు.

# సంధానకర్తలుగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలి

**● యువజన కాంగ్రెస్ నేతల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు**

**మానకొండూర్, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంధానకర్తలుగా పని చేయాలని పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసనససభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా అట్ల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోండ్ర సురేష్ (మానకొండూర్), కర్ర మణికంఠ (తిమ్మాపూర్), రాపోలు నవీన్ (గన్నేరువరం), కర్రావుల సందీప్ (బెజ్జంకి), ఎర్రోజు సంతోష్ (ఇల్లంతకుంట)లు గురువారం మర్యాదపూర్వ కంగా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసినప్పుడు ఆయన వారిని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలోనే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రీయాశీలక పాత్ర పోషించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై నిర్వహిస్తున్న ప్రజాపాలన -ప్రజావిజయోత్సవాల్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేయాలన్నారు. అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన వారిని గెలిపించే బాధ్యత యువజన కాంగ్రెస్ పైననే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెక్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్, గోగూరి నర్సింహారెడ్డి,బండారి రమేశ్,పోలు రమేశ్,పోలు రాము, ఇర్ఫాన్, ఆశిష్ పాషా, మాతంగి అనిల్, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా

**● 8న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ● మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2:30 గం.లకు గ్రామాల వారీగా ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి ● త్వరలో నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి ● వారి చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ● పసలేని ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే తన ఎజెండా అని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2:30 గం. లకు నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సాధించిన విజయాలను గ్రామ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాల పసలేని విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. అనంతరం ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, గ్రంథాలయ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్ లను, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అధ్యక్షులను, కార్యదర్శులను సన్మానించుకోబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి 10 నుండి 25 మంది ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైనన్ని నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గనికి మంజూరు కాలేదని స్పష్టం చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోబోతు న్నామని, అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహించు కోబోతున్నమని తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్‌లో ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు మండల వైస్ ప్రసిడెంట్లు, మండల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన యువ నాయకత్వం కాంగ్రెస్ పార్టీబలో పేతనికి మరింత కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు ఉత్తదేనా..?

**● ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం**

**● చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేయాలి**

**● వరంగల్ కలెక్టరేట్ ధర్నాలో ఎంసిపిఐ(యు)**

**● జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**






**నర్సంపేట, డిసెంబర్ 05(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన మాట ఉత్తదేనా అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రశ్నించారు. ప్రజా పాలన ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల హామీలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పేదలు పార్టీ కార్యకర్తలు వందలాది మంది వరంగల్ కలెక్టరేట్ కు భారీ ప్రదర్శనగా వచ్చి ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను చూపెట్టి రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అరకొర అమలు చేసి ఇదే గొప్ప ప్రజా పాలన అంటూ ప్రచార ఆర్భాటం చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే రైతులకు కూలీలకు మహిళలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూలి వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను కౌలు రైతులను గుర్తించి సంవత్సరానికి 15 వేల రూపాయల రైతు భరోసా పట్ట రుణాలు బీమా నష్టపరిహారం అందించాలని కోరారు.అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్ డిడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూలి గృహలక్ష్మి పేరుతో మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని మహిళలకు నెలకు ?2,500 చేయూత పథకం కింద పెన్షన్లు నెలకు 4000 రూపాయిలు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఎన్నో ఆశలు కల్పించిన ప్రభుత్వం పేరుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పి ఆచరణలో 3000 బస్సు సర్వీసులను రద్దు చేశారని ఇదేరా మహిళా సంక్షేమం అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ కూడగట్టి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని డిఆర్ఓ కి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంద రవి నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య నలవెల రవి మంద బాబు సోమిడి శ్రీనివాస్ సోమిడి రవి గోవర్ధన్ రాజు గజవెల్లి జగపతి గడ్డం స్వరూప గణిపాక బిందు జెట్టి రాజు ప్రమీల నిర్మల షబానా అనిల్ రాజు అన్నెబోయిన ప్రేమలత పెండ్యాల మల్లయ్య లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వరి మొక్కజొన్న పత్తి కొయ్యకాళ్లను కాల్చకూడదు

**● ప్రపంచ మృత్తిక ఆరోగ్య దినోత్సవం**

**● వ్యవసాయ అధికారి శ్రీనివాస్**




**ఖానాపూరం, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం గ్రామము మరియు అశోక్ నగర్ గ్రామాలలో రైతులకు నేల యొక్క ఆరోగ్యాన్ని భూసారాన్ని పరిరక్షించుకునే వివిధ పద్ధతులను, మరియు మట్టి నమూనా తీసే విధానం దాని యొక్క ప్రాముఖ్యతను గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో వరి మొక్కజొన్న పత్తి కొయ్యకాళ్లను కాల్చకూడదని, కాలిస్తే మిత్ర పురుగుల సంఖ్య మరియు సేంద్రీయ కర్బనము లో గణనీయంగా తగ్గుదల, తద్వారా భూసారం క్షీణత ఏర్పడి రైతుల దిగుబడి గణనీయంగా తగ్గిపోవునని, పర్యావరణం కాలుష్యమగునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఖానాపూర్ ఆశాదీప్, వ్యవసాయ విస్తరణాధికారి అశోక్ నగర్ నాగరాణి రైతులు పాల్గొన్నారు

# ఉమ్మడి వెల్గటూర్ మండల యువత అధ్యక్షుడిగా పూదరి రమేష్



**వెల్గటూర్, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** వెల్గటూర్, ఎండపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుడిగా పూదరి రమేష్ ను రెండవసారి ఏకగ్రీవ ఎన్నిక సహకరించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి, మద్దుల గోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి సహకరించిన అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ ఆదేశాలతో పనిచేస్తామని అన్నివేళలా పార్టీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడినికి నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు యువత ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తారని ఆయన తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని రిలయన్స్ మార్ట్ ముందు ప్రధాన రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బైకుపై వెళ్తున్న వ్యక్తిని కాలేజీ బస్సు ఢీకొని, బస్సు వెనక టైర్ కింద పడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కొత్తపల్లి మండలం సాలెహ్ నగర్ కు చెందిన మహేరాజ్ (అబ్బు) (19) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతుడు ఏసీ మెకానిక్ గా పని చేస్తున్నాడు



## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న కొప్పుల స్నేహాలత



**వెల్గటూర్, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్యాక్స్ చైర్మన్ గోళి రత్నాకర్ మనుమడు గోళి విరాన్స్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిరంజీవిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్, రంగు తిరుపతి గౌడ్, ఎర్రోళ్ల మహేష్, పల్లెర్ల సతీష్, బుసార్తి గంగారాం లతో పాటు కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ అర్చకులు నాగరాజ్ శర్మ ప్రత్యేకంగా ఆశ్రయించారు. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి మృతి



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 5(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలో కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన ఘటనకు సంబందించి. మొగుళ్లపల్లి ఎస్సై బి అశోక్ అందించిన కథనం మేరకు. మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు రాయిశెట్టి రాజ్ కుమార్ (26)గత సవత్సరంన్నర క్రితం మొగుళ్లపల్లి మండలం. పోతుగల్ గ్రామానికి చెందిన కొంతం రాజేశ్వరి సదయ్య దంపతుల కూతురుతో వివాహం జరిగింది. పెళ్ళైన కొద్ది రోజులకే మృతుడు రాజ్ కుమార్ కు తన భార్య మధ్య కలహాలు రావడంతో రాజకుమార్ అత్త మామ ఇద్దరు కలసి అల్లుడు కూతురు విషయంలో జోక్యం చేసుకొని అల్లుడైన రాజకుమార్ ను మానసికంగా ఇబ్బంది పెట్టేవారని. 3 డిసెంబర్ మంగళవారం రోజున రాజ్ కుమార్ తన కూతురు పురుడు శు భ కార్యక్రమం అత్త వారి ఇంట్లో జరిగింది. మృతుడు తన తండ్రి భార్య కూతురు తో పురుడు శుభ కార్యంలో పాల్గొ న్నారు. శు భాకార్యం ముగిసిన తర్వాత భార్యను ఇంటికి వెళ్దా మని చెప్పడంతో అత్త మామ ఇద్దరు రాజ్ కుమార్ ను మాన సికంగా దూశించడంతో తట్టుకోలేక 4 డిసెంబర్ బుధవారం రోజున సాయంత్రం తన స్వగ్రామం మొగుళ్లపల్లి కి వచ్చి క్షనికావేశంలో క్రిమి సంహారక మందు కొనుగోలు చేసి మొగుళ్లపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం వెనకాల కాళీ ప్రదేశంలో తనవెంట తెచ్చుకున్న క్రిమి సంహారక మందు సేవించడంతో. అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందనీ. తన తండ్రి మూగయ్య. కొడుకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యుల సహాయంతో ఆచూకీ కోసం వెతకగా ఖాళీ ప్రదేశంలో శవమై కనిపించడం జరిగిందని మృతుడి తండ్రి రాయిశెట్టి మూగయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహన్ని చిట్యాల ప్రభుత్వ మార్చురికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేయడం జరుగుతుందనీ మొగుళ్లపల్లి ఎస్సై బి అశోక్ తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఎన్.సి.డి, అభా కార్యక్రమంపై శిక్షణ...

**రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 5, గురువారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంత రావు రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆధ్వర్యంలో జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు మరియు స్టాఫ్ నర్స్ కు ఎన్.సి.డి మరియు అభా కార్యక్రమం పై శిక్షణ ఇచ్చినారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రక్త పోటు, మధుమేహము, గుండె సంబంధిత వ్యాధులు, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మొదలగు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయవలెనని, అత్యవసర చికిత్స అందించాల్సిందిగా సూచిస్తూ ఆభా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ వ్యాధిగ్రస్తుల వివరాలు ఐడి కార్డులో నమోదు చేయడం గురించి అవగాహన కల్పించడమైనది. జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్ లకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎంహెచ్వో డాక్టర్ ఎస్ రజిత, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ సంపత్ కుమార్ మరియు డీడియం కార్తీక్, హెచ్ ఇ బాలయ్య పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కట్టర్‌ను కలిసిన పెద్దపెల్లి ఎంపీ, కొత్త విద్యుత్ ప్రాజెక్టు పై చర్చలు...



**రామగుండం, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు ఎంపీ వంశీ కృష్ణ వడ్డం కేంద్ర విద్యుత్ మరియు గృహ నిర్మాణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ని కలిశారు, రామగుండంలో 3x800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుపై చర్చించడానికి. ఈ ప్రాజెక్టు దేశ విద్యుత్ ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించగలదని, దేశానికి 25% విద్యుత్ అవసరాలను తీర్చగలదని ఎంపీ ప్రాముఖ్యతను వివరించారు. మంత్రి ఖట్టర్ ఎంపీ యొక్క ప్రయత్నాలను ప్రశంసించి, ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిగణిస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి సభలో ఎంపీ వంశీ కృష్ణ ఇచ్చిన వాగ్దానానికి ఇది మరింత బలాన్ని చేకూరుస్తోంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి మద్దతుతో తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న రామగుండం ఇప్పటికే దేశీయ విద్యుత్ ఉత్పత్తిలో ప్రధాన కేంద్రంగా నిలిచింది. 3x800 మెగావాట్ల సామర్థ్యాన్ని కలిగిన ఈ కొత్త ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే కాకుండా, దేశంలోని పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు సుస్థిరమైన మరియు నమ్మదగిన శక్తిని అందిస్తుంది.ఈ అభివృద్ధి దేశ ప్రగతికి అవసరమైన మౌలిక వసతులు మరియు శక్తి భద్రతను మెరుగుపరచడంలో ఈ నాయకుల సమిష్టి కృషిని ప్రతిబింబిస్తుంది.

## కాంగ్రెస్ హామీలు - 6 గ్యారంటీలు, 66 మోసాల పైన చార్జిషీట్ ఎమ్మార్వోకి వినతి





**గంగాధర, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఈరోజు గంగాధర మండల ఎమ్మార్వో కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే నెరవేర్చాలని ఈరోజు గంగాధర మండల ఎమ్మార్వో కి ఇవ్వడం జరిగింది.సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 420 మాటలతో అర్థం కాని 66 వాగ్దానాలతో 6 గంట గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను సబ్బండ వర్గాలను కర్షక కార్మిక రైతు విద్యార్థి మరియు యువకులను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దదెక్కడానికే లక్ష్యంగా చేసుకొని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటికి సంవత్సరం గడుస్తున్నా సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను మరిచి మతిమరుపు రాజకీయాలను చేస్తూ నేడు కేసీఆర్ను ప్రభుత్వాన్ని మించి ప్రజలను మోసం చేయడం దురదృష్టకరమని అన్నారు .గంగాధర మండల లో నేటి ఎమ్మెల్యే తో పాటు ఆనాటి పీసీసీ అధ్యక్షుడిగా నేటి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మరియు నాయకులు గంగాధర మండల లో విద్యార్థులకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ విద్యార్థులను మోసం చేయడం అలాగే నష్టపోతున్న రైతులకు పరిహారాలు ఇప్పిస్తాము అని చెప్పి ప్రజలను మోసం చేయడం అదేవిధంగా ప్రతి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు మరిచి కేవలం ప్రభుత్వాన్ని జోకే పని తప్ప అభివృద్ధి పని పెట్టుకోలేదని విమర్శించారు.స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆలోచించాలి నేటికీ మీరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలైన పనులని మర్చిపోకూడదని వారు ఎమ్మెల్యే గారికి సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చిన నిధులను మీరు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అని తీర్చిదిద్దే ప్రయత్నం నియోజకవర్గంలో చేస్తున్నారని వారు. మీకు దమ్ముంటే రాష్ట్రంలో మీరు వంద రోజులలో చేస్తానన్న ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఈరోజు నియోజకవర్గంలో వచ్చేసి 20% పెండింగ్ ఉన్న రైతు రుణమాఫీలను కావచ్చు మీరు హామీ ఇచ్చిన పదంగా 416 ఆసరా పింఛన్లు కావచ్చు మీరు హామీ ఇచ్చిన విధంగా పంట పండించిన ప్రతి రైతుకు అది ఏ వడ్ల గింజల అయినా కూడా బోనస్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా మేము కార్యక్రమాలు రైతులతో మరియు సబ్బండ వర్గాలతో చేస్తామని ప్రభుత్వానికి సూచించారు అదేవిధంగా స్థానిక ఎంపీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి పైన దృష్టి పెట్టి వారి సహకారాలు తీసుకోవాలని కానీ మీరు మంత్రి పైన అనుచిత వాక్యాలు కాంగ్రెస్ నాయకులు కానీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మానుకోవాలని సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ , దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినేసాగర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి,యువమోర్చా జిల్లా కార్యదర్శి గుండారపు సంపత్ కుమార్,ఉపాధ్యక్షులు బొమ్మకంటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్,రేండ్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు సుద్దాల రవీందర్ రెడ్డి పెంచాల రాములు, ఎంపిటిసి బిజెపి సీనియర్ నాయకులు బాపు లచ్చయ్య .మాజీ ఉప సర్పంచ్ గాలి పెల్లి శ్రీనివాస్,కోల శ్రీనివాస్,దళిత మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర, యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, మండల కిసాన్ మోర్చా నాయకులు కట్ల శ్రీనివాస్, దేశెట్టి రవి, శ్రీనివాస్, శ్రీకాంత్ ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ జాఫర్ ఘనవిజయం...



**కరీంనగర్, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ జాఫర్ ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. ఇటీవలే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరగగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవిని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించారు. మమ్మురంగా ప్రచారం చేసినప్పటికీ హోరాహోరీగా జరిగిన యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ ఉపాధ్యక్ష ఎన్నికల్లో మొహమ్మద్ జాఫర్ ఉపాధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. బుధవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలను యూత్ కాంగ్రెస్ అఫీషియల్ వెబ్సైట్ లో విడుదల చేసింది. కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మొహమ్మద్ జాఫర్, ఈ సందర్భంగా మొహమ్మద్ జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం పేరుతో గడచిన రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం కేటాయించనని విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు (57) వేల ఉద్యోగాలను ఒకే సంవత్సరంలో భర్తీ చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ ఘనత అని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ ను కార్పొరేషన్ లో పూర్తిస్థాయిలో బలోపేతం చేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు అన్ని డివిజన్లలో యూత్ కాంగ్రెస్ సైనికులను తయారు చేసి ఈ సమయం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ స్థాయి నాయకులందరికీ యూత్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తనకు ఓటేసిన ప్రతి ఒక్క యువతకు కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తామని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఉప్పరి విశాల్ ఘనవిజయం...

- కార్పొరేషన్ అధ్యక్షుడిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ తరపున కృషి చేస్తా
- కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పరి విశాల్ వెల్లడి



**కరీంనగర్, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఉప్పరి విశాల్ (737) ఓట్లతో ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. ఇటీవలే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరగగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించారు. మమ్మురంగా ప్రచారం చేసినప్పటికీ హోరాహోరీగా జరిగిన యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్ష ఎన్నికల్లో దాదాపు (210) భారీ ఓట్ల ఆదిత్యంతో ఉప్పరి విశాల్ అధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. బుధవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలను యూత్ కాంగ్రెస్ అఫీషియల్ వెబ్సైట్లో విడుదల చేసింది. కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఉప్పరి విశాల్, నేరేళ్ల మాజీ ఎమ్మెల్యే దివంగత ఉప్పరి సాంబయ్య మనవడు, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఉప్పరి రవి కుమారుడు కావడం విశేషం. ఈ సందర్భంగా ఉప్పరి విశాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం పేరుతో గడచిన రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం కేటాయించనని విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు (57) వేల ఉద్యోగాలను ఒకే సంవత్సరంలో భర్తీ చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ ఘనత అని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ ను కార్పొరేషన్ లో పూర్తిస్థాయిలో బలోపేతం చేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు అన్ని డివిజన్లలో యూత్ కాంగ్రెస్ సైనికులను తయారుచేసి ఈ సమయం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ స్థాయి నాయకులందరికీ యూత్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తనకు ఓటేసిన ప్రతి ఒక్క యువతకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం ప్రత్యేకమైన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని ఇది దేశంలో యువత కోసం సువర్ణ అక్షరాలతో లిక్కించదగబడిన కార్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తామని యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## ఖమ్మర్ పల్లిలో ప్రజా పాలన విజయోత్సవాలలో సుడా చైర్మన్...





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖమ్మర్ పల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయవత్సవాలు కార్యక్రమానికి హాజరైన ప్రజా పాలన విజయోత్సవ బాల్కొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రైతు మరియు మహిళా సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రజా పాలన విజయోత్సవ బాల్కొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో సాధించిన విజయాల గురించి మాట్లాడారు. అనంతరం మహిళా సమైక్య సంఘాలు తయారు చేసిన పిండి వంటలను అందరికి అందజేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

## పంటల అవశేషాలను నేలలో కలియదున్నాలి

**- కోఆర్డినేటర్, జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి**



**రాజన్నసిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు ప్రపంచ నేల దినోత్స వము ను పురస్కరించుకుని జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కరీంనగర్ వారి ఆధ్వర్యంలో "పంట అవశేషాల యాజమాన్యం" మరియు భూసారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ను రైతు వేదిక, పల్లె నిజామాబాద్ లో వ్యవసాయ శాఖ వారితో కలిసి నిర్వహించడం జరిగినది.ప్రపంచ నేల దినోత్సవంలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ మరియు వ్యవసాయ శాఖ, కొనరావుపేట్ వారి అధ్వర్యంలో "పంట అవశేషాల యాజమాన్యం మరియు భూసార ప్రాముఖ్యత మీద రైతు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, కొనరావుపేట వారితో కలిసి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నేల సారవంతతను, భూసార పరీక్షలు, మట్టి నమూనా, నేల స్వభావం వాటి గురించి వివరించారు. అదేవిధంగా పచ్చి రొట్టె ఎరువులు మరియు సేంద్రియ ఎరువులు వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే రైతులందరిని మట్టి పరీక్షలు చేసుకొని, వాటి ఆధారంగా సూచించిన విధంగా ఎరువుల మోతాదును వాడాలని సూచించారు. అలాగే జిల్లా ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్.రాజేంద్ర ప్రసాద్ వరి పంటలో వచ్చు పురుగులు, తెగుళ్లు ముఖ్యంగా అగ్గితెగులు మరియు మోగి పురుగు యాజమాన్యం గురించి వివరించారు. తదుపరి వ్యవసాయ సహా సంచాలకులు, వేములవాడ డివిజన్ రామారావు మాట్లాడుతూ రైతులు పశువుల ఎరువును విధిగా వాడాలని, అదే విధంగా పంట అవశేషాలను కాల్చకుండ నేలలో కలియదున్నాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి పంట అవశేషాల యాజమాన్యంలో మల్చర్‌ని ఉపయోగించే విధానాన్ని కూడా రైతులకు డెమో ద్వారా చూపించడం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డాక్టర్. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డాక్టర్. రాజేంద్రప్రసాద్, వ్యవసాయ సహా సంచాలకులు రామ రావు, వ్యవసాయ విస్తరణ అధికారిని పద్మ, స్రవంతి, శ్వేత, సహజ, రమేష్, రహమాన్ మరియు సేవ్స్ ఎన్.జి.ఓ. ప్రతినిధి శ్రీకృష్ణ మరియు ఎక్సెల్ అగ్రి సొల్యూషన్స్ కంపెనీ ప్రతినిది రాజేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల, డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో ఈనెల 8వ తారీఖున విజయోత్సవ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభకు మంత్రులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతున్నారని. మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు , మాజీ డైరెక్టర్లు సీనియర్ నాయకులు , కార్యకర్తలు మహిళలు అనుబంధ సంఘాల నాయకులు , అందరూ గ్రామ గ్రామాల వారిగా జనాన్ని ఎక్కువగా తరలించి సభను విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య , మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి రాయకోమురు మాజీ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి , ఎస్సీ సెల్ ,బీసీ సెల్ ఎస్టి ,సెల్ నందరాజు ,బొట్ల రవి ,బుర్ర శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ , రైతు విభాగం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ , స్థానిక మాజీ ఎంపిటిసి దొబ్బేట్ అనిల్, యూత్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాటలలో ప్రజా పాలన కాదు ప్రభుత్వం ఆచరణలో చూపాలి

● విజయ సారథి సిపిఐ జిల్లా కార్యదర్శి



**కురవి,డిసెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాపాలన ఏర్పడి సంవత్సరమైనా మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో ప్రజలకు చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అన్నారు సిపిఐ మండల కార్యవర్గ సమావేశం కురవి మండల కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయ సారధి మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతృత్వ పాలన సమాధి చేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారములోకి తీసుకొచ్చి సంవత్సరమైన సందర్భంగా సంబరాలకే పరిమితం కాకుండా నిజాయితీగా పాలన సమీక్ష చేసుకోవాలని హితవు పలికారు , ప్రభుత్వం మాటల ఆడంబరాలుతో కాలం గడుపుతూ ప్రతిపక్షాన్ని జన రంజకంగా విమర్శించటంతో సరిపెట్టుకోకుండా ప్రధాన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని, అధికారం కట్టబెట్టారని ఒంటెద్దు పోకడలకు పోకుండా, మిత్రపక్షమైన సిపిఐ చేసే నిర్మాణాత్మకమైన సూచనలను పాటిస్తూ, సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య తురక రమేష్, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ప్రయాణం పెట్టి మా పొట్టలు కొడతారా..?

● ఆటో కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి..

● ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు



**బయ్యారం, డిసెంబర్ 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 7న, తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఆటోల బందును జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఏఐటీయూసీ మండల కన్వీనర్ సారిక శ్రీను,సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న,టి యు సి ఐ మండల నేతబిల్లా కంతి సూర్యం లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7వ, తేదీన ఒక్కరోజు రాష్ట్ర బందును విజయవంతం చేయాలని, చలో హైదరాబాద్ కు వేలాదిగా కార్మికులు తరలి రావాలని జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.15000 ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని అన్నారు. తక్షణమే ఆటో కార్మికులకు జీవనభృతిని అమలు చేయాలని,ఆటో రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆటో లకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని,50 సం.లు నిండిన ప్రతి ఆటో డ్రైవర్ కు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని, 'ఓలా', 'దిబ్బర్','రాపిడ్డో'లను నిషేధించి ప్రభుత్వమే ఒక నూతన యాప్ ను తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా తెలంగాణలో మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ఆటోలు నడిచే పరిస్థితి లేక ఆటో డ్రైవర్లు చాలా దీన పరిస్థితిలో ఆటోల కిస్తీలు కట్టుకోలేక,కుటుంబాలు పోషించలేక కార్మికులు నడి బజారున పడ్డారని,ఆటో డ్రైవర్లు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, మంచి పరిపాలన అందాలని, అందరికీ మంచి సదుపాయాలు ఉండాలని ఆశించి ఓట్లు వేస్తే ఉచిత ప్రయాణం పెట్టి మా పొట్టలు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆటో డ్రైవర్లకు జీవనభృతి కింద రూ.15 వేల రూపాయలు ఇవ్వాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో ఆటో జేఏసీ నాయకత్వంలో కార్మికుల తో పెద్ద ఎత్తున ఉద్యమాలతో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులుఎస్కే యాకూబ్,నిమ్మల వీరన్న ,బాబు సింగ్, నల్లబోతు వెంకన్న, నాగేశ్వరరావు, శ్రీను సాయి, సుబ్బు, చిన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శులకు కన్నీరు తెప్పిస్తున్న అధికారులు ?

● పనుల భారంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు

● ఆవేదన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు



**తొరూర్ ప్రతినిధి, డిసెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామపంచాయతీలో ఉద్యోగం చేయడం ఎంతో భారంగా మారిందని పంచాయతీ కార్యదర్శులు ఎవరికీ చెప్పుకోలేని ఆవేదనను అనుభవిస్తున్నారు. గ్రామాలలో సర్పంచులు ఉన్న సమయంలో ఒక అధికారిగా ఉండే కార్యదర్శి పదవి సర్పంచులు లేకపోవడంతో పని భారం వారి పైన పడటమే కాకుండా వారి జేబులో నుండి డబ్బులు ఖర్చు చేస్తూ గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. వారి ఉద్యోగం చేస్తున్నారని ఆనందం కూడా లేకుండా పోయింది. ప్రభుత్వం ఇచ్చే ఎన్నో ఆదేశాలకు వారే అన్ని పనులు చేయించాల్సి వస్తుంది. పనుల భారం పెరిగి ఒక్కరి బిక్కిరి అవుతున్నట్లు రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నారు రోజువారి పారిశుద్ధ్య పనులను పరిశీలన గ్రామ సర్పంచులు లేని పంచాయతీల భారం మోయటమే కాకుండా వారికి వచ్చే వేతనం కూడా పనులకు కేటాయించడమే కాకుండా చేస్తున్న పనులకు డబ్బులు సరిపోక అప్పుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు దీనికి తోడు పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సప్లమెంటరీ ఓటర్ జాబితా రూపొందించాల్సి రావటం పంచాయతీలకు సంబంధించిన జమా లెక్కలు ఖాతాలు ఏడాది ముగింపు లెక్కలు తక్షణమే పంపించాలంటూ అధికారుల వత్తిడి వారు చేసిన ఖర్చులకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాక పోవడంతో కుటుంబ వారిని మోయలేక అప్పులు తెచ్చిన ప్రాంతంలో వడ్డీలకే సరిపోతుందని కుటుంబ పోషణ భారంగా మారి చివరికి వీధిపాలు కావాల్సిందేనని అంటున్నారు ఇప్పటికైనా అధికారులు సరైన నిర్ణయం తీసుకొని వారికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు రాష్ట్రం మొత్తంలో బకాయిలు 9 కోట్లు ఉండవచ్చని అంచనా. గ్రామాల నిర్వహణ భారం అంతా కార్యదర్శులపై పడింది. గ్రామాల్లో పారిశుద్ధ పనుల్లో వినియోగించే డీజిల్ ఖర్చు కోసం నిత్యం 500 నుండి 1500 వరకు అవుతుందని బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయటం మంచినీటి సరఫరా లో పైపులైన్ లీకేజీలు తదితర మరమ్మత్తులు చేయటం కోసం ఒక్కో కార్యదర్శి వేలాది రూపాయలను వెచ్చిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీలో 6 నుండి 15 లక్షల వరకు ఖర్చుపెట్టి అప్పులు తెచ్చిన డబ్బులతో పనులు చేయిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు వారు పడే కష్టాలను వారు చేసిన అప్పులను పరిగణంలోకి తీసుకొని నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే కార్యదర్శుల కుటుంబాలు వారి పోషణ భారంగా మారిపోతుందని ఎవరికీ చెప్పుకోలేని దినావస్థలో కాలం వెలదీస్తున్నారు. వారి కష్టం వెనకాల ఎంత బాధ దాగున్నదో ఎవరు అర్థం చేసుకుంటారు. అధికారులారా మా బాధలను గమనించి మా కష్టాలు తీర్చే విధంగా ఆదుకోవాలని ప్రాదయపడుతున్నారు.

# యూత్ కాంగ్రెస్ లీడర్లను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం, డిసెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తన క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ మరియు బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులను గురువారం శాలువాలతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు.ఈ సత్కారంలో ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, కొత్తగూడెం జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి ,బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండా నాగరాజు లు సత్కరించిన వారిలో ఉన్నారు.అదే విధంగా నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను, తమ గెలుపునకు సహకరించిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ రాజ్యం కై ప్రతి నాయకుడు పాటుపడాలని,సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చాలని,ప్రజల సాధక– బాధకా లలో వెన్నుతట్టి నిలవాలని నూతనంగా ఎన్నికైన నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,చెరుకుపల్లి నరసయ్య,గుంజ వీరస్వామి, వీరబోయిన సంపత్ యువత, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు 'సరస్వతి' విద్యార్థి ఎంపిక



**రామడుగు, డిసెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 3 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా రామడుగు మండలకేంద్రంలో గురువారం వ్యాసరచన పోటీలు చేపట్టారు. ఇందులో వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం విద్యార్థి పాల్గొని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. 'అవినీతి నిర్మూలన%–% పౌరుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎల్లమ్మల ప్రసన్న పాల్గొని సీనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించింది. కరీంనగర్లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రసన్నను స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, సోషల్ టీచర్ సంపత్, టీచర్స్ అభినందించారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుని అనుపురం పరుశురామ్ గౌడ్‌ను శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే చొప్పదండి మేడిపల్లి సత్యం



**రామడుగు,డిసెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా అనుపురం పరశురాం గౌడ్ ఎన్నిక యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల్లో రామడుగు మండల అధ్యక్షులు గా భారీ మెజార్టీతో గెలుపొందాడు అనుపురం పరుశురాం గౌడ్ ను శాలువాతో సన్మానించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ పంజాల శ్రీనివాస్ గౌడ్ జవ్వాజీ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సదరం స్లాట్‌ల కోసం మీ సేవా సెంటర్‌లలో బుక్ చేసుకోవాలి

## - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు వెల్లడి

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 5 (పిసీడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్–2024 మాసంలో జరిగే సదరం క్యాంపుల గురించి 6వ తేదీ శుక్రవారం నాడు మధ్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు చేయబడుతుంది.కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రావుకి పరామర్శించిన మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ ...



**మానకొండూరు, డిసెంబర్ 05 (పీసీడబ్ల్యూ న్యూస్):** గురువారము రోజు శంకరపట్నం మండలంలోని ఎరడపెల్లి గ్రామంలో ఇటీవలె కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ రావు తల్లి మృతి చెందినారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మరియు కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి రమణారెడ్డి, వెంకటేష్ గౌడ్, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ బర్త్ డే వేడుకలు



**హసన్‌పర్తి, డిసెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు హసన్ పర్తి మండల కేంద్రంలో టిపిసిసి ఎస్సి విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య బర్త్డే కేక్ కట్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంచారు.రాజభద్రయ్య మాట్లాడుతూ రాజనర్సింహ ఆరురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీ కొరకు సేవలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్, సిరంగి సునీల్ కుమార్, ఉసిల్ల నర్సింగరావు, ఎనుముల కొండల్ రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్, బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పావని కంటి ఆసుపత్రి ఆదిర్వంలో నిరుపేదలకుఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 05(పిసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు చేట్ పల్లి సుధాకర్,బొడ్డుదామోదర్,శ్రీనివాస్ రావు,శ్రీరామ్ బిక్షపతి,మహిపాల్ రెడ్డి,మారుతి,గంగ నీలయ్య,చంద్రమౌళి, మల్లేశం, బుచ్చిరాజం,ఆసుపత్రి సిబ్బందిలు పాల్గొన్నారు.



# అధికారం కోసం కాంగ్రెస్ గ్యారంటీల గారడి చేసింది.. ప్రజా పాలన ఫెయిల్

**● 6 గ్యారంటీలు, హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది.. ● వేలకోట్ల రైతు భరోసా ఏగనామం పెట్టింది.. ● రైతు భరోసా ఇవ్వకుండా, అరకోర రుణమాఫీ చేసి రైతు పండుగ పేరిట డ్రామాలు చేస్తుంది ● కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు... ● ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు... ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు..**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 05 డిసెంబర్ (పీసీడబ్ల్యు న్యూస్):** కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున మానకొండూర్ , హుజురాబాద్ నియోజకవర్గాల సభలు ఆయా నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు కరివేద మహిపాల్, అలివేలు సమ్మిరెడ్డి , ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా సభల కు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా. 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా. 6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా. నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా రైతు భరోసా ఎగ్గొట్టినందుకా.. రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా. పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్ధిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయ డంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. బిజెపి జిల్లా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మానకొండూరు మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, గన్నేరువరం మండల అధ్యక్షుడు నగులూరు శంకర్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దొంగల రాములు నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్, చైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**హసన్పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామానికి హనుమకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి తల్లి పింగిలి సౌదామని దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని, సౌదామని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ రాస్తారోకో నిర్వహించిన ఎమ్మెల్యే

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు సాయంత్రం 7 గంటలకు ఎన్.టి.ఆర్ చౌరస్తా లో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేల, నాయకుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎన్.టి.ఆర్ చౌరస్తా లో రాస్తారోకో, ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట ఇచ్చారు... అమలు చేశారు

**● ప్రజల ఆకాంక్ష మేరకే మల్లంపల్లి మండలం... ● జనం కోసమే సీతక్క అంటూ జనాల కితాబు... ● ప్రాణాలను లెక్క చేయని ఉద్యమ సూర్యుడిలా జంగు సైరన్ ఊదీనా గోల్కొండ రాజు.. ● త్వరలోనే ఆఫీసులు ఓపెన్ చేస్తాం...**







**మల్లంపల్లి, డిసెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల ఆకాంక్ష మేరకే మల్లంపల్లి మండలం ను ఏర్పాటు చేశామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శుక్రవారం నూతనంగా ఏర్పడ్డ మల్లంపల్లిలో ప్రజలతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంబరాలలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లంపల్లి లోని జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం గడపకముందుకే మల్లంపెల్లి ని మండలం గా ఏర్పాటు చేశామని అన్నారు. 2023 ఎన్నికలలో లబ్ధి పొందేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నామమాత్రంగా మల్లంపల్లి మండలం ప్రకటించినప్పటికీ సాంకేతిక సమస్యలతో మూలన పడిందని అన్నారు. కానీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం నుండి నాడు సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ములుగుకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వం ఏర్పడగానే మల్లంపల్లిని మండలముగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ,ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మల్లంపల్లిని మండలం గా ప్రకటించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎటువంటి ఆంక్షలు, అడ్డంకులు లేకుండా సంపూర్ణ గెజిట్ నెంబర్ విడుదల చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మల్లంపల్లి నీ మండలం ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త మండలానికి కావలసిన వసతులు,అన్ని శాఖల భవనాలు త్వరలోనే ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. అలాగే ఈ నూతన మండలంలోని ఎన్నో ఏళ్లుగా మూలన పడి ఉన్న భూములకు పట్టాలను సైతం జారీ చేస్తామని అన్నారు. ఈ పరిసరాలలోనే తొందర్లోనే 400 ఎకరాల భూమి సేకరించి,చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. గత ఎన్నికల సమయంలో తనను ఓడించడానికి వందల కోట్ల రూపాయల ఖర్చు చేసి అనేక జిమ్మిక్కులు చేశారనీ అన్నారు. తొందర్లోనే ములుగు మున్సిపాలిటీకి గెజిట్ నెంబర్ తో ప్రతిపాదన రాబోతుందనీ తెలిపారు. ములుగు జిల్లా ములుగు మండలం లోని మల్లంపల్లి గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్రం అవతరించినప్పటి నుంచి మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా గుర్తించాలంటూ అనేకసార్లు ప్రభుత్వానికి నిర్ణయించుకున్న ఫలితం లేకపోవడంతో గ్రామస్తులందరూ కలిసి జేఏసీగా ఏర్పడి మండల సాధన సమితి పేరుపై ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని మండలం ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం అంటూ ఏళ్ల తరబడి సాగిన ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎట్టకేలకు మల్లంపల్లి మండలాన్ని చేస్తూ గురువారం జీవోని జారీ చేసింది. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ప్రకటించడంతో గ్రామ ప్రజలు సంబరాల్లో మునిగితేలారు. **2014 నుండి మల్లంపల్లి మండలం ఆకాంక్ష....**తెలంగాణ ఉద్యమం ముగిసిన వెంటనే ములుగు జిల్లా మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం 2014 నుండి గత మాజీ సర్పంచ్ గోల్కొండ రవి అలాగే చందకుమార్ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగాయి. స్థానిక యువకులు మల్లంపల్లి మండల సాధన సమితి పేరుతో కమిటీ గా ఏర్పడి గోల్కొండ రాజును అధ్యక్షుడిగా ఎన్నుకొని మండల ఏర్పాటు కోసం పోరాటాన్ని ప్రత్యేకంగా ప్రారంభించారు. **మల్లంపల్లి మండల సాధన కై ఉద్యమాలు...**మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు వినుత్న మైన కార్యాక్రమా లతో ఉద్యమాన్ని కొత్త పుంతాలు తొక్కించారు. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని మండల ఆకాంక్షను తెలియచేసే విధంగా కార్యక్రమాలు చేపట్టారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ 2019 ములుగు ప్రజా ఆశీర్వాద సభలో మల్లంపల్లి ని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఎందుకు మండలంగా ఏర్పాడాలి అనే అంశం, మండలం ప్రయోజనాలను సామాన్య జనానికి అర్ధమయ్యేలా చెయ్యడంలో మండల సాధన సమితి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలను నిర్వహించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మండలాల జాబితాను విడుదల చేసినప్పుడు ఆ జాభితాలో మల్లంపల్లి పేరు లేకపోవడంతో సాధన సమితి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమం లో సాధన సమితి నాయకులు పెట్రోల్ పోసుకొని ఆత్మహతి కి పాల్పడ్డారు. ప్రాణాలు సైతం పణంగా పెట్టి చేస్తున్న సాధన సమితి ఉద్యమానికి మల్లంపల్లి ప్రజల మద్దతుతో పాటు చుట్టుపది గ్రామపంచాయతీల నాయకుల కలయికతో యుద్ధం ఇంకా మిగిలే ఉంది అనే శీర్షికలో ఉద్యమ శిభీరాన్ని ఏర్పాటు చేసి 100 రోజులు నిరంతరంగా అనేక రూపాలలో ఒక క్రమ పద్దతిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మంత్రికి ఎదురై, ప్రతి ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా, రాస్తారోకోలు, ధర్నాలు ,ర్యాలీలు,వంట వార్పు తోపాటు కలెక్టరేట్ ముట్టడి,అసెంబ్లీ ముట్టడి, వ్యూహాత్మకమైన ఎత్తు గడలతో ఎదురు వచ్చినా ప్రతి సందర్భాన్ని మండలం కోసం అందిపుచ్చుకొని ఉద్యమ కార్యక్రమాలు చేపట్టారు. **జెడి పేరుతో మల్లంపల్లి మండలం పేరు....** ప్రభుత్వ పక్షాన ములుగు జిల్లా ఇన్చార్జి జడ్పీ చైర్మన్గా గతంలో కొనసాగిన మల్లంపల్లి వాస్తవ్యుడైన కుసుమ జగదీశ్వర్ మండల ఏర్పాటు కోసం పరితపించిన పార్టీ అంతర్గత సమస్యల వల్ల ఆలస్యాన్ని చవిచూశాడు అనేకరకాలుగా ప్రయత్నాలు చేసాడు. ముఖ్యమంత్రి కెసిఆర్ నోటివెంట హామీ ఇప్పించేంత కృషి చేసినప్పటికి చివరకు అంతిమ ఫలితం చూడలేకపోయాడు. మొదటినుండి ఉద్యమ నేపథ్యం ఉన్న కుసుమ జగదీశ్వర్ సాధన సమితి ఉద్యమాన్ని గౌరవించి ఒక సందర్భంలో మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం ఏడు ఎంపీటీసీల పార్టీ నిబంధన కోసం నర్సంపేట నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను కలుపుకోవడానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ఒప్పించే ప్రయత్నంలో మండలం కోసము తన ఆత్మా భీమానాన్ని సైతం పక్కనపెట్టి పాద నమస్కారాలతో ఒప్పించే ప్రయత్నం చేశారని, అకస్మాత్తుగా అనారోగ్య కారణంతో కుసుమ జగదీశ్వర్ మరణించడంతో మల్లంపల్లి స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జేడీ మల్లంపల్లి గా మండలాన్ని ప్రకటించాలని మండల సాధన జేఏసీ ప్రభుత్వాన్ని కోరింది. మంత్రి సీతక్క సైతం మల్లంపల్లి మండలానికి గ్రామస్తులు సూచించిన విధంగా జెడి పేరు పై మండలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. **మంత్రి సీతక్క మేలు మల్లంపల్లి వాసులు మర్చిపోరు – మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు.** టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఎమ్మెల్యే గా ఉన్న సీతక్క సాధన సమితి ఉద్యమానికి పూర్తి మద్దతును ఇవ్వడమే కాకుండా అసెంబ్లీలో సైతం తన గొంతు ఎత్తి ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రస్తుతం మంత్రి హోదాలో ఉన్న సీతక్క అదే స్థాయిలో ప్రైమరీ గెజిట్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి ఇచ్చిన మాట కోసం మండలాన్ని ఏర్పాటు చేశారు. మండల ఏర్పాలులో మంత్రి సీతక్క చేసిన మేలు మల్లంపల్లి గ్రామస్తులు ఎన్నటికీ మరువలేరు.**జడ్పీ చైర్మన్ జగదీష్ పేరుతో జెడి మల్లంపల్లిగా మండలం పేరు పెడతాం-మంత్రి సీతక్క.** శుక్రవారం మల్లంపల్లి ఏర్పాటుపై మల్లంపల్లిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవక ముందే మల్లంపల్లి మండలం ప్రకటించాం అని, ఎటువంటి ఆంక్షలు అడ్డంకులు లేకుండా సంపూర్ణ గెజిట్ నెంబర్ విడుదల చేసాం అని,గత ప్రభుత్వం నామమాత్రంగా మల్లంపల్లి మండలం ప్రకటించినప్పటికీ మండలం కాకుండా కొన్ని శక్తులు అడ్డుపడ్డాయి అని,పాదయాత్రలో భాగంగా ములుగు వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మండలం ప్రకటించారు అని,మల్లంపల్లి మండలం ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త మండలానికి కావలసిన వసతులు,అన్ని శాఖల భవనాలు ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తాం అని, తొందర్లోనే 400 ఎకరాల భూమి సేకరించి,చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అని, దివంగత జడ్పీ చైర్మన్ జగదీష్ పేరుతో జెడి మల్లంపల్లిగా మండలం పేరు పెడతాం అని అన్నారు.**మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు..**కొన్ని ఏళ్ల నుండి మల్లంపల్లి మండలం కోసం అనేక ఉద్యమాలు చేశామని మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు.. గతంలో మల్లంపల్లి మండలం పేరు చెప్పి ప్రతి ఎన్నికల సందర్భంగా తమ ఓట్లను వాడుకున్నారని , మండలం ను మాత్రం ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేశారని అన్నారు. తమ చిరకాల వాంఛి అయిన మల్లంపల్లి ని మండలంలో ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా మండలమును ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానుతు రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ల్యాద శ్యామ్ రావు, గోల్కొండ రవి, శ్రీకాంత్ రెడ్డి, మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు, నాయకులు కానుగంటి సతీష్ శేఖర్ అజయ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.